
# గీతలు

- బులుసు-జీ-ప్రకాష్



కులశేఖర్రావు అని అభిమానంగా తల్లిదండ్రులు నామకరణం చేసినా వ్యాకుల శేఖర్రావు అయాడు కులశేఖర్రావు. కారణం- ఈనాడు యువతను పట్టి పీడిస్తున్న వ్యాధి, సర్వం నిరుద్యోగపర్వం! భవిష్యం అంధకార బంధురం!

కులశేఖర్రావు ఎన్నో పోటీ పరీక్షలు రాశాడు. అయినా ఏదీ కలిసి రాలేదు. కులశేఖరాళ్వారు రాసిన 'ముకుంద మాల'ను నిత్యమూ పారాయణం చేస్తూనే వున్నాడు- తన కాపేరు తల్లిదండ్రులు పెట్టినందుకు!

''విచారించకురా అబ్బాయ్! వెయ్యికి 999 మందికి ఉద్యోగాల్లేవు. అందులో నువ్వొకడివి. వెయ్యికి 999 మందికి ఉద్యోగాలొచ్చేశాయనుకో, ఆ వెయ్యిమందిలోనూ ఉద్యోగం రాని దురదృష్టవంతుడివి నువ్వొకడివే అని బాధ పడవచ్చు.'' అని ధైర్యం అనే బలవర్ధక ఔషధాన్ని చ్చారు నాన్నగారు.

''నాయనా! ఆ వెంకటేశ్వరస్వామిని ఓమాటు దర్శనం చేసుకుని రారా! పరిస్థితులన్నీ చక్కబడతాయి'' అంది అమ్మ.

అమ్మ!- ఎంత తియ్యని మాట!

'మాతృదేవోభవ' అని ముందు అమ్మనే అన్నారు. ఏ మగవాని పేరు ముందైనా 'శ్రీ' అని రాస్తారు. శ్రీ అమ్మే కదా! సృష్టికి మూలమైన 'పార్వతీ పరమేశ్వరులు' 'లక్ష్మీనారాయణులు'- ఈ పేర్లలో ముందున్నది అమ్మే! సర్వసంగ పరిత్యాగి అయిన సన్న్యాసి సైతం ముందు అమ్మకి దండం పెట్టాలి! సన్న్యాసి తండ్రి మాత్రం కొడుక్కి దండం పెట్టాలి. ఇదీ శాస్త్రం.

అమ్మను మించిన గొప్ప శిల్పి లేక కళాకారిణి ఈ విశాల విశ్వంలో లేదు. ఒక కళాకారుడు తన వద్దనున్న ఉలీ, సుత్తీ శాణంతోనూ ఒక శిలను అందంగా చెక్కి, మలచి, జీవకళలు ఉట్టిపడే అందమైన ఆకృతిని ఏవిధంగా సృష్టిస్తాడో, అలాగే అమ్మ తన గర్భంలోని పరమాణువంత బీజాన్ని తొమ్మిది నెలలపాటు మలచి, శిల్పి వలె కళ్లూ ముక్కూ చెవులూ శిరస్సూ కాళ్లూ చేతులతోను ఒక బిడ్డ ఆకృతికి రూపకల్పన చేస్తుంది!

'శివశ్శక్త్యాయుక్తో భవతి' శివునకు శక్తియుక్తులను ఇచ్చే తల్లి! అన్నారు ఆదిశంకరులు తన 'సౌందర్యలహరి'లో.

''తల్లీ! నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్'' అంటూరు. తులసీమాత యొక్క ఒక దళంతో, ఈ జగద్భారాన్ని మోస్తున్న ఆ కృష్ణభగవానుణ్ని త్రాసులో తేల్చేసింది రుక్మిణి. అమ్మమాట ప్రకారం తిరుపతి వెళదామని డబ్బులడిగేడు నాన్నని. ''వాడొక్కడే ఎందుకు? మనం కూడా ఆ స్వామిని దర్శించుకొద్దాం'' అన్నారు నాన్నగారు.

ముగ్గురికీ కలిపి డబ్బులిచ్చారు నాన్నగారు. వారంరోజులు ముందుగా ముగ్గురికీ టిక్కెట్లు రిజర్వ్ చేయించాడు కులశేఖర్రావు- విశాఖ నుండి బయలుదేరే 7488 తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో.

తామెక్కిన కంపార్టుమెంటులోనే సుమారు యాభై అరవై మంది పెళ్లివారు- పెద్దా చిన్నా, ముసలీ ముతకా, ఆడా మగా, పిల్లా పిచికా- తిరుమలగిరిపై వివాహానికి వెళుతున్నారు.

''ఒరే పెద్దాడా! సామానులన్నీ ఎక్కించావా?''

''ఆ ఎక్కించాం.''

''ఒరే బుజ్జీ! ఆవకాయ జాడీలు జాగ్రత్త''

''ఆ అలాగే.''

''ఒరే చంటీ! నాచేతి కర్ర ఎక్కడెట్టేవురా?''

''నీచేతిలోనే ఉంది తాతా.''

''అన్నీ బావున్నాయ్ కానీ, మనవాళ్లందరూ జాగ్రత్తగా ఎక్కేరో లేదో లెఖ్ఖపెట్టేరా?''

''ఆ ఆ లెఖ్ఖపెట్టేం.''

''అసలువాళ్లిద్దరూ ఎక్కేరా లేరా?''

''ఎవరా అసలువాళ్లు?''

''ఇంకెవరూ? పెళ్లికూతురూ పెళ్లికొడుకూను.''

''ఆ ఎక్కేరు''

''ఒసేయ్ సుబ్బులూ! నీ కూతురు ముక్కుచీమిడి తుడవ్వే. మొహానికంతటికీ రాసేసుకుంటూంది.''

ఇలా కొనసాగుతున్నాయి పెళ్లివారి సంభాషణలు. మొత్తం కంపార్ట్‌మెంటంతా నూరేళ్ల పంటవారి కోలాహలం. ఇంకెవ్వరూ మధ్యలో దిగే ప్రయాణికులే లేరు. కులశేఖర్రావుకీ అతని తల్లిదండ్రులకీ మంచి కాలక్షేపం. మర్నాడు దయం తిరుపతి చేరేరు. దిగిన తరువాత పెళ్లివారిదంతా ఓదారి. కులశేఖర్రావు, అతని తల్లిదండ్రులదీ ఓదారి.

కొండమీదికెళ్లడానికి ఎవరి క్యూ వారిది. కులశేఖర్రావు అమ్మా నాన్నా- ముగ్గురూ కొండెక్కిపోయేరు. ఎవరి సామాను వారు పట్టుకున్నారు. కష్టపడీ క్యూలో నిలబడి కాటేజి సంపాదించారు.

సీతారామ కల్యాణమంటపంలో పెద్ద రభస. రగడ.

''నిజం బావగారూ! నామాట నమ్మండి. ఆ బ్రీఫ్‌కేస్ కనబడ్డంలేదు. ముహూర్తం మించిపోకుండా ఆ మూడు ముళ్లూ వేయించండి. ఇంటికెళ్లగానే పొలం అమ్మేసి మీ రుణం తీర్చుకుంటాను. బాబ్బాబూ!'' అని కాళ్లమీద పడ్డాడు పెళ్లికూతురి తండ్రి.

''ఈ సినిమా కథలు చెప్పకండి బావగారూ! సినిమా కథలు కేవలం నటన. నిజజీవితంలో నటించకండి.'' పెళ్లికొడుకు తండ్రి పెళ్లికూతురి తండ్రితో అంటున్నాడు.

పెళ్లికూతురు బిత్తరపోయి చూస్తోంది. తన జీవితంలో పాలుపంచుకోవలసిన వ్యక్తి, మూడుముళ్లూ వేయకుండా లేచిపోయేటట్టున్నాడు. ఆమెకేమీ పాలుపోవడంలేదు.

తండ్రి ఆదేశాలకోసం ఎదురుచూస్తున్నాడు పెళ్లికొడుకు. 'లేవరా లే!' అంటే లేచిపోడానికి రెడీ! పండు... డుడు!

''అయ్యా! ఆగండి!'' అంటూ కులశేఖర్రావు ... కళ్యాణమంటపంలో అడుగుపెట్టేడు.

''అయ్యా! ఇదిగో మీ బ్రీఫ్‌కేసు! మా అబ్బా... కేసు, మీ బ్రీఫ్‌కేసు మారిపోయాయి. అవి ఒకే ... చెందినవి. ఒకే రంగు. తాళం చెవితో ఎంత విప్ప... చినా విడడంలేదు. బరువులో కూడా తేడా వుంది.

పెళ్లికూతురు తండ్రి పెట్టెవిప్పి చూశాడు. ... కుండా పదివేల కట్టలు పదీ పదిలంగా ఉన్నాయి.

పెళ్లికూతురి తండ్రి పొంగిపోయేడు. ''స్వామీ! ... నీ లీల!'' అంటూ వైకుంఠ ద్వారంవైపు తిరిగి ... జోడించాడు. 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చు... ఆడపెళ్లివారు.

''అయ్యా! మా బ్రీఫ్‌కేసు ... యండి. మావాడు కట్టుకుందికి ... ల్లేవు'' అన్నాడు కులశేఖర్రావు తం...

''ఇదుగోనండీ మీ బ్రీఫ్‌కేసు. ... చాలా చాలా కృతజ్ఞుణ్నండీ! మీ ... ఎలా తీర్చుకోవాలో బోధపడ్డంలే... అన్నాడు పెళ్లికూతురి తండ్రి, కు... ర్రావు తండ్రి చేతులు పట్టుకుంటూ.

''రుణం తీర్చుకోవచ్చు నాన్న... వాళ్లబ్బాయి కాళ్లు కడగండి'' అంది ... కూతురు. ఆమె ఒక రాణీరుద్రమ! ... ఝాన్సీ రాణీ!- ''ఆయన బ్రీఫ్‌కే... పాటు, మన బ్రీఫ్‌కేసు కూడా ... యండి!''

పెళ్లికూతురు తండ్రి ఆశ్చర్యపోయా...

''ఇదేనా నీ నిర్ణయం తల్లీ?''

''ఔను నాన్నగారూ! ఇదే, నా నిర్ణయ...'' అంది పెళ్లికూతురు.

పాత మగపెళ్లివారు కిక్కురుమనకుండా బిచాణా ... శారు.

కులశేఖర్రావు, అతని తల్లిదండ్రులు ఆశ్చర్యపోయే... కలయా? వెంకట మాయయా? తాము వచ్చిందొకందు... జరుగుతున్నదింకొకటి.

''అయ్యా క్షమించాలి. మా అబ్బాయికి ఉద్యోగం లే... నా పెన్షన్‌తోనే కాలం గడుపుతున్నాం'' అన్నాడు కుల... ర్రావు తండ్రి.

''ఫర్వాలేదు బావగారూ! ఒప్పేసుకోండి. ఈ లక్ష... యల్లోనూ ఏదైనా చిన్న వ్యాపారం చేసుకోవచ్చు'' అన్... పెళ్లికూతురి తండ్రి.

''ప్రభూ! నీ నిర్ణయం శిరోధార్యం'' అంటూ వెంకటే... స్వామికి అంజలి ఘటించారు కులశేఖర్రావు- తల్లిదం... లూను.

ఇప్పుడు, కులశేఖర్రావు- అతనిలో సగం లక్షణ... కల్ షాపు లక్షణంగా నడుపుకుంటున్నారు. ఉద... పదింటికి షాపు తెరచి రాత్రి పదివరకూ షిఫ్టీ ఇతను... ఆమె- షిప్పు డ్యూటీ చేసుకుంటున్నారు.

'గీతార్థసారమిచ్చి గీతలెన్నో మార్చేనే!' అనే ... దూరంగా మైక్‌లోంచి వినిపిస్తోంది.